
- యాంత్రిక జీవన విధానంలో శరీరంపై అశ్రద్ధ
- మాంసకృతులతోనే ఆరోగ్యమంటూ అపోహలు
- ఫాస్ట్‌ఫుడ్, వేపుళ్లతో దవాఖాన పాలవుతున్న వైనం
- మేధోశక్తి పెంపునకు కూరగాయలే మేలంటున్న వైద్యులు
- వెజిటేబుల్స్ రుచిపై ఆసక్తి చూపుతున్న ప్రజలు
- డిమాండ్‌కు అనుగుణంగా సేంద్రియ పద్ధతిలో సాగు



# శాకాహారం.. ఆరోగ్యకరం



మక్తల్ టౌన్, అక్టోబర్ 8 : ఆహా ఏమి రుచి తినరా మైమరిచి.. తాజా కూరలలో రాజా ఎవరంటే.. వంకాయే అంటూ ఆకుకూరలపై సినీగేయకులు సైతం పాటలు రాసారు. అలాంటి తాజా ఆకుకూరలను విడిచి ఫాస్ట్‌ఫుడ్, వేపుళ్లతో మాంసాహారంపై ఆసక్తి కనబరుస్తూ అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు ప్రజలు. ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్యులు సూచిస్తున్నారు. మేధోశక్తిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేసే ఆకుకూరలను తీసుకోవాలని చెబుతున్నారు. క్యాబేజీతో బరువును తగ్గించుకునే అవకాశమున్నది. అంతేకాకుండా కాకరతో షుగర్ వ్యాధి తగ్గింపు, అరటితో జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. ఆకుకూరలు సైతం కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటున్న ప్రజలు సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన కూరగాయలను కొనుగోలు చేసేందుకు అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో ప్రభుత్వం సైతం కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నది. రైతులు సైతం సేంద్రియ పద్ధతిలో, పెరటి తోటల పెంపకంతో లాభాలను గడిస్తున్నారు.

### బీరతో ఆరోగ్యం పదిలం..

కూరగాయల మార్కెట్‌లో అన్ని కాలాల్లో లభించే కాయగూరల్లో బీరకాయ ఒకటి. అనారోగ్యంతో ఉన్నవారు దీనిని ఆహారంలో తీసుకుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. నెలసరితో బాధపడుతున్న వారు సైతం బీరకాయను ఆహారంగా తీసుకుటే ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు సూచిస్తారు. పిల్లలకు ఈ కూరగాయ వంటకం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

### బెండతో మిజిస్ అధికం..

బెండకాయలో మిజిస్ వంటి పదార్థం అధికంగా ఉంటుంది. ఇది కడుపు మంట నుంచి ఉపశమనాన్ని కల్గిస్తుంది. వీటిలో పీచు పదార్థం ఎక్కువగా ఉండడంతోపాటు విటమిన్ సి అధికంగా ఉంటుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు, ఎసిడిటీ నివారణకు బెండకాయ ఎంతో ఉపయోగపడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌ను నయం చేస్తుంది. బెండ కాయ డికాషన్ తాగితే జ్వరం తగ్గుముకం పడుతుంది. దీంతోపాటు శ్వాసకోశ వ్యాధులను నయం చేస్తుంది.

### ఉల్లితో ఎంతో మేలు...

తల్లి లాంటి ఉల్లి శరీరంలో ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ''తల్లి చేయని మేలు ఉల్లి చేయును'' అనే సామేత వాడుకలో ఉంది. రక్తపోటు, గుండె జబ్బు నివారణకు, నిద్రలేమి సమస్యకు ఉల్లి ఎంతగానో ఉపయోగపడుతుంది.

### కంటిచూపునకు.. ఆకుకూరలు

ఆకుకూరలు రోజు వారీ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. వీటి వల్ల కంటిచూపునకు ఎంతో మేలు కలుగుతుంది. గోంగూర, తోటకూర, పాలకూర ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం. వీటిలో మిటమిన్ సి ఉంటుంది. పప్పుతో కలిపి వీటిని వండి తింటే ఆ రుచే వేరు. ఆకుకూరలు జీర్ణశక్తిని ఎంతోగానో పెంచి ఆకలిని పుట్టిస్తాయి.

### మునగ..

మునగ కాయ, ఆకుల్లో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఏ, సీ తోపాటు పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది గనేరియా, సిటిలిస్ వ్యాధులను నయం చేయడంతోపాటు జీర్ణశక్తిని పెంచుతుంది. మునగకాయ ముక్కలను నీటిలో వేస్తే నీరు కూడా శుద్ధి అవుతుంది. మనుషులతోపాటు జంతువులకూ శక్తివంతమైన ఆహారం.

### టమాట..

ఈ కూరగాయకు ఒక ప్రత్యేకత ఉంది. కాయకూరల్లో వేడివేడి టమాట పప్పు ప్రతి ఇంటి వద్ద నోరు ఊరిస్తుంది. దీంట్లో 'సి' మిటమిన్ అధికంగా ఉంటుంది. టమాటను అన్ని రకాల వంటల్లో వినియోగించవచ్చు. దీనిలోని సిట్రిక్ ఆమ్లం ఎసిడిటీని దూరం చేయడంతోపాటు ఎముకలు గట్టి పడేందుకు ఉపయోగపడుతుంది. టమాటను కూరగాయాల్లో వినియోగించడం ద్వారా బరువు తగ్గడంతోపాటు పక్షవాతం కూడా తగ్గుతుంది. టమాటను రోజూ తినడం ద్వారా కొలెస్ట్రాల్ తగ్గుముకం పడుతుంది.

### కాకర..

కాకర రసం సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది. ఇది షుగర్ వ్యాధిని తగ్గించేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ కూరగాయ తినడానికి చేదుగా ఉన్న శరీరానికి ఎంతో మేలు కలిగిస్తుంది. ఈ పంట అన్ని ప్రాంతాల్లో పండుతుంది. సోరియాసిస్ వ్యాధి నివారణకు కాకర ఉపయోగపడుతుంది. కాకరలో మెగ్నీషియం, పొటాషియం సమృద్ధిగా లభిస్తాయి. కాకర పులుసును బెల్లంతో వండితే వదిలిపెట్టరు. కాకరకాయ వ్యాధి నిరోధక శక్తిని పెంపొదిస్తుంది. ఇమ్యునో మోడలేటర్‌గా పనిచేయడం వల్ల ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది.

### రారాజుగా వంకాయ..

వంకాయలో చాలా రకాలున్నాయి. తెల్ల వంకాయ, పొట్టి వంకాయ, నీటి వంకాయ, ముళ్ల వంకాయ ఇలా వంకాయలు చాలా రకాలున్నాయి. 'వంకాయ' రుచికి పెట్టింది పేరు. వంగలో విటమిన్లు, కీలకమైన పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ కూరలోని పోషకాలు యాంటి యాక్సిడెంట్లుగా పనిచేస్తాయి. శరీరంలో ఎక్కువ ఉన్న ఐరన్‌ను ఇది తొలగిస్తుంది. క్యాన్సర్‌నూ నివారిస్తుంది. కీళ్ల సమస్యలకు చెక్ పెడుతుంది.

### పొట్లకాయతో హుషారు..

పొట్లకాయ కూర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్లకాయలోని ప్రొటీన్లు చిన్నారులను హుషారుగా ఉంచుతాయి. జీర్ణశక్తిని పెంచుతుంది. పొట్లకాయ కూర దేశమంతా లభిస్తుంది.

### అరటితో ఆరోగ్యం..

అరటికాయలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయి. ఇందులో పిండిపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ప్రతి 100 గ్రాములు అరటిలో 20 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇది సులభంగా జీర్ణమై మలబద్ధకాన్ని నివారిస్తుంది. బీపీ, ఎసిడిటీని తగ్గిస్తుంది. విరేచనాలను తగ్గించడమే కాకుండా జ్వరపీడితులకు బాగా ఉపయోగపడుతుంది.

### చర్మసౌందర్యాన్ని పెంచే క్యారెట్..

క్యారెట్ కూర తిడం వల్ల చర్మసౌందర్యం పెరుగుతుంది. ఇందులో విటమిన్ 'ఎ' ఎక్కువగా ఉంటుంది. రేచీకటిని నివారిస్తుంది. ఇందులో ఉండే పాల్‌కర్నినర్ క్యాన్సర్‌ను నివారిస్తుంది. యాంటీ యాక్సిన్‌గా పనిచేసి శరీరంలోని చెడును బయటకు పంపుతుంది. పక్షవాతం రాకుండా చేస్తుంది. 'క్యారెట్' క్యాన్సర్ పోరాట యోధుడిగా పిలవబడుతుంది.

### చిక్కుడుతో చిక్కులు మాయం..

గోరుచిక్కుడు, సోయచిక్కుడు, పందిరి చిక్కుడు తినడానికి చిక్కుడులో ఎన్ని రకాలో.. గుండెజబ్బులతో బాధపడుతున్న వారికి చిక్కుడు మంచి ఆహారం. రోజువారీ ఆహారంలో చిక్కుడును తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. చిక్కుడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిరాయిడ్‌లు పెరగకుండా చేస్తుంది. అరకప్పు చిక్కుడు కూరలో ఏడు గ్రాముల ప్రొటిన్స్, 8 రకాల మిటమిన్లు ఉంటాయి. చిక్కుడు తినడం వల్ల ఐరన్ పెరగడంతోపాటు ఆరోగ్యంగా జీవిస్తారన్నారు.

### క్యాబేజీతో బరువుకు చెక్..

క్యాబేజీని రోజువారీ ఆహారంలో తీసుకోవడం ద్వారా బరువుకు చెక్ పెట్టవచ్చు. అదేవిధంగా క్యాన్సర్‌ను నివారించవచ్చు. పువ్వుబుట్ట రూపంలో లభించే ఈ కూర ఆకుకూరల జాతికి చెందింది. ఇందులో లెవనాయిడ్స్ సమృద్ధిగా లభిస్తాయి. క్యాన్సర్‌ను నివారిస్తుందని వైద్యుల సూచన. అంతేకాకుండా బాలింతలు క్యాబేజీని ఆహారంగా తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా తయారవుతారు.

### కూరగాయలతో ఆరోగ్యం..

శాకాహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యంతోపాటు దృఢత్వంగా తయారవుతారు. పిల్లలు, నడివయష్కులతోపాటు అందరూ కూరగాయలు తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారు. సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంటను తినడం ఆరోగ్యానికి శ్రేయష్కరం.

– డాక్టర్ శ్రీకాంత్, మక్తల్



# పాలమూరు సిగలో.. కలికితురాయి

- ఎడ్యుకేషన్ హబ్‌గా మారనున్న మహబూబ్‌నగర్
- జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు జీవో జారీ
- 30 ఎకరాల్లో క్యాంపస్ నిర్మాణం
- ఇక్కడ చదివిన వారికి ఐటీ హబ్‌లో ప్లేస్‌మెంట్లు
- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

### పాలమూరుపై సీఎంకు ప్రత్యేక ప్రేమ..

మహబూబ్‌నగర్ జిల్లాకు జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ కావాలని ముఖ్యమంత్రిని అడిగిన వెంటనే మంజూరు చేసి 15 రోజుల్లోనే జీవోను ఇవ్వడం సీఎం కేసీఆర్ పాలమూరుపై ఉన్న ప్రేమకు నిదర్శనం. పేద విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించినా దూరంగా వెళ్లి చదవలేక మధ్యలోనే చదువును ఆపేస్తున్నారు. మహబూబ్‌నగర్‌కు ఇంజినీరింగ్ కళాశాల రావడం మనందరం అదృష్టం. ఇక్కడ చదువుకున్న ఇంజినీర్లను ఐటీ పార్కు అనుసంధానం చేసి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. జిల్లాకు ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కేసీఆర్‌కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు.

– శ్రీనివాస్‌గౌడ్, ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి



మహబూబ్‌నగర్ అక్టోబర్ 8 ( నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాలమూరులో మరో ప్రతిష్టాత్మక విద్యాలయం రాబోతున్నది. ఇప్పటికే మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఫిజియోథెరపీ కాలేజీ, డిగ్రీ జూనియర్ కాలేజీలతోపాటు కస్తూర్బా, జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలు.. అనేక ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఒక్కొక్కటిగా వెలుస్తున్నాయి. ఇదే కోవలో ప్రతిష్టాత్మకమైన జేఎన్టీయూ యూనివర్సిటీకి అనుబంధంగా ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గత నెల సెప్టెంబర్ 16న సీఎం కేసీఆర్ పాలమూరు–రంగారెడ్డి ద్వారా ఉమ్మడి జిల్లా ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చిన రోజే మహబూబ్‌నగర్‌లో జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జీవో నెంబర్ 76 ద్వారా ఈనెల 4న జీవో విడుదలైంది. దీంతో ఈనెల 6వ తేదీన భారీ ర్యాలీ నిర్వహించి విద్యార్థులు, మంత్రి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

### 30 ఎకరాల్లో కాలేజీ క్యాంపస్..

పాలమూరు పట్టణానికి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల రావడంతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుమారు 30 ఎకరాల్లో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు అధికారులను ఆదేశించారు. ఇక్కడి విద్యార్థులకు హైదరాబాద్‌లో ఉండే కళాశాలలకు దీటుగా అన్ని వసతులతో ఇంజినీరింగ్ కళాశాలను అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి చెప్పారు. ఎలాంటి లోటు లేకుండా క్యాంపస్ ఏర్పాటు చేసి అన్ని వసతులు అందిస్తామని పేర్కొన్నారు..

### ఎడ్యుకేషన్ హబ్‌గా పాలమూరు..

మహబూబ్‌నగర్ పట్టణం ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతున్నది. గతంలో ప్రభుత్వపరంగా ఉన్న కళాశాలలు ఉమ్మడి రాష్ట్రంలో నిర్వీర్యం చేశారు. పేద విద్యార్థులకు విద్యను అందకుండా దూరం చేశారు. ఫలితంగా చదివితే ప్రైవేట్ కాలేజీల్లో లేకపోతే ఏదో పని చేసుకుని బతికేలా విద్యార్థులను మానసికంగా చదువుకు దూరం చేశారు. తెలంగాణ వచ్చాక మహబూబ్‌నగర్ జిల్లా ఏకంగా ఎడ్యుకేషన్ హబ్‌గా అవతరించింది. తొలి మెడికల్ కాలేజీని అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ప్రస్తుత జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి జిల్లాకు తీసుకొచ్చారు. 2018లో మెడికల్ కాలేజీ నిర్మించి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అట్టహాసంగా ప్రారంభించారు. 2018 ఎన్నికల తర్వాత మంత్రిగా శ్రీనివాస్‌గౌడ్ నర్సింగ్ కాలేజీ, ఫిజియోథెరపీ కాలేజీ, డిగ్రీ కాలేజీలు, కస్తూర్బా జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజీలు, అనేక రెసిడెన్షియల్ పాఠశాలను నెలకొల్పి మహబూబ్‌నగర్‌ను విద్యాహబ్‌గా మార్చారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్లు ఫుల్ అవుతున్నాయి. దీనికి అనుబంధంగా పాలిటెక్నిక్, సాంకేతిక కళాశాలలో కూడా వసతులు మెరుగుపర్చడంతో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. దీనికి తోడు జిల్లా కేంద్రంలో స్టేడియంలో వసతులు, క్రీడా సౌకర్యాలు కల్పించారు.



జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల మంజూరుపై జీవో రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

### జేఎన్‌టీయూ రాకతో విద్యార్థుల హర్షం..

మహబూబ్‌నగర్ పట్టణానికి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల రావడంతో విద్యార్థులు సంబురపడుతున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఇప్పటివరకు విద్యార్థులకు ఇంత పెద్దఎత్తున సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వాలు ఏవీ లేవని, వారంతా ముక్తకంఠంతో నినదించారు. కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి




బోయిన్‌పల్లితండాలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేరాజేందర్‌రెడ్డి

నారాయణపేట రూరల్, అక్టోబర్ 8 : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అన్నివిధాలుగా అభివృద్ధి చేసి దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపారన్నారు. రైతుల కోసం వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతుబంధు పథకం అందజేస్తున్నారన్నారు. అన్ని మతాల వారికి ప్రాధాన్యతను ఇస్తూ కానుకలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. పేదలకు ఇంటి నిర్మాణాల కోసం గృహ లక్ష్మి పథకం ద్వారా రూ.3లక్షల ఆర్థికసాయం అందజేస్తున్నారన్నారు. అనంతరం బండగొండలో రూ.15లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు, పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. అలాగే అభంగాపూర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించి నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించారు. తిర్మలాపూర్‌లో పార్టీ జెండావిష్కరణ, బస్టాండ్ ప్రారంభోత్సవం, మహిళా సంఘం భవనం ప్రారంభోత్సవం చేశారు. మోకహనుమాన్‌తండాలో పార్టీ జెండాఆవిష్కరణ, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. కోటకొండలో పార్టీ జెండావిష్కరణ, రూ.15లక్షలతో ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అమ్మిరెడ్డిపల్లిలో పార్టీ జెండావిష్కరణ చేశారు. అప్పక్‌పల్లిలో పార్టీ జెండావిష్కరణ, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. చిన్నజట్రంలో పార్టీ జెండావిష్కరణ, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. లక్ష్మీపూర్‌లో పార్టీ జెండావిష్కరణ, వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రూ.18లక్షలతో కల్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ చేశారు. బోయిన్‌పల్లి, అంత్వార్,కొల్లంపల్లి, వందర్‌గుట్టతండాలో పార్టీ జెండాఆవిష్కరణ, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. లింగంపల్లి, పిల్లిగుండ్లతండాలో పార్టీ జెండావిష్కరణ, నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ తాజుద్దీన్, మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, మండలాధ్యక్షుడు రాములు, కార్యదర్శి రవీందర్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు మోహన్‌నాయక్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, స్వప్న, పుష్పలత, శేఖర్ పాల్గొన్నారు.

# ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే..

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

మూసాపేట, అక్టోబర్ 8 : కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ తక్కువ సమయంలో ఊహించని అభివృద్ధి చేశారని, దీంతో ప్రజలంతా బీఆర్‌ఎస్‌వైపే ఉన్నారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మూసాపేట మండల కేంద్రంతోపాటు జానంపేట, తాళ్లగడ్డ, పోల్కంపల్లి, అచ్చాయిపల్లి, నందిపేట, వేముల తదితర గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. జానంపేటలో యాదవ సంఘం వద్ద ఎమ్మెల్యేకు గొంగడితో సన్మానించి, గొర్రె పిల్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జానంపేట జాతీయ రహదారి నుంచి తాళ్లగడ్డకు రూ.2.50కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అచ్చాయిపల్లిలో రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కనకాపూర్ తండా వరకు బీటీ రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే రోడ్డు వేసుకుందామని చెప్పారు. జానంపేటలో రూ.20లక్షల నిధులతో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి, రూ.12లక్షలతో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, రూ.10 లక్షలతో వాల్మీకి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డబుల్‌బెడ్రూం ఇండ్ల వద్ద రూ.29లక్షలతో నిర్మించిన తాగునీటి సంపును ప్రారంభించారు. పోల్కంపల్లిలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఏడు మంది లబ్ధిదారులకు రూ.6,93,500ల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. కొమిరెడ్డిపల్లికి చెందిన ధర్మారెడ్డికి రూ.3లక్షల చెక్కును అందజేశారు. అలాగే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జానంపేట కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్ల నారాయణ ఎమ్మెల్యే సమక్ష్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నందిపేట, వేముల, కొత్తపేట పలు అభివృద్ధి లు, శంకుస్థాపనలు, ముసాపేటలో తిరుపతయ్య, ఖాదర్‌తోపాటు 40 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. 80 డబుల్‌బెడ్రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్‌ఈ పుల్లారెడ్డి, ఎంపీడీవో స్వరూప, జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, ఎంపీపీ కళావతి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, సర్పంచులు శ్రీకాంత్‌రెడ్డి, అరుణ, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శేఖర్, ఎంపీటీసీలు అంజనేయులు, సుకన్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అచ్చాయిపల్లిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# 60ఏండ్లలో కాంగ్రెస్ చేసింది శూన్యం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



కారుకొండ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బిజినేపల్లి, అక్టోబర్ 8 : 60ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసింది శూన్యమని, సీఎం కేసీఆర్ హయాంలోనే తక్కువ సమయంలో ఊహించని అభివృద్ధి సాధించినట్లు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వట్టెం, కారుకొండ తండా, కారుకొండ, వసంతాపూర్, గుడ్లనర్వ, పాలెం గ్రామాల్లో పదేండ్ల ప్రస్థానంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన వెంకటాద్రి నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేశామని, మిగిలిన వారికి సైతం న్యాయం చేసేలా చూస్తామన్నారు. వెంటాద్రి రిజర్వాయర్‌లో ముంపునకు గురైన రైతులకు అన్ని వసతులతో ప్రత్యేకంగా కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు కేసులు వే యడం ద్వారనే పనులు ఆలస్యమయ్యాయని, ఇప్పటి వరకే పంట పొలాలకు నీరు అందేవన్నారు. అనంత రం పలు గ్రామాల్లో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లు చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా ర ఘునందన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ బా ల్‌రాజుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్మయ్య, తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, పులెందర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చిన్నారెడ్డి, రమణి, రాము, శ్రీశై లం, అల్లోజీ, శ్రీనివాస్‌రెడ్డి, లావణ్య, నాగరాజు, శం కర్, రాములు, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే చేరికలు

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిల



ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

మల్దకల్, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివస్తున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్దకల్ మండలంలోని దాసరిపల్లి సర్పంచ్ భరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే బండ్ల సమక్ష్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు భవానీప్రసాద్, మహేందర్, నర్సింహులు, జీవన్, విజయ్, వీరేష్, సర్వేష్, అంజి నర్సింహులు, చాకలి సర్వేష్, సూరి, సామేంద్ర, రాముడు, కర్రెన్న, వెంకటేశ్, మల్లేష్, సవారప్ప, కర్ణతోపాటు మరికొంత మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్ల స్థలాలు

అలంపూర్, అక్టోబర్ 8 : అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాలు అందజేస్తామని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని క్యాతూరుకు చెందిన వందమంది లబ్ధిదారులకు సర్పంచు లలితమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి స్థలం పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ మంజుల, మద్దిలేటి, శ్రీనివాసులు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఇబ్రహీం, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు నర్సన్‌గౌడ్, క్యాతూరు సాగునీటి ఎత్తిపోతల పథకం కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం